17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం, 19 ఫిబ్రవరి 2024



## 7వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధం' కార్యక్రమం



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 7వ డివిజన్ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం (గ్లోబ్ బొమ్మ) సమీపంలోని కమ్యూనిటీ హాల్ దగ్గర ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు పారుపల్లి చిట్టి శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం దళితుల సంక్షేమ పథకాలని తీసేసిన జగన్‌పై వై.సి.పి ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు చూస్తే మొగుడిని కొట్టి మొగసాలికెక్కినట్టు ఉందనీ, ఒకపక్క దళితులకు ఎంతో ఉపయోగకరమైన ప్రభుత్వ పథకాలను తీసివేసి, ఇంకొకపక్క సభలలో నా ఎస్సీలు, నా ఎస్టీలు అని ప్రేమ ఒలకబోస్తున్నాడన్నారు. దళితులని అధికారంలోకి రావడానికి వాడుకుని తీరా ముఖ్యమంత్రి అయ్యాకా వారు స్వశక్తితో ఆర్థికంగా సామాజికంగా బలపడకుండా, కేవలం తన దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి బతికేలా చేయడమే జగన్మోహన్ రెడ్డి నైజం అని చదువుకున్న దళితులకి అర్థమైందనీ ఇకపై మరోసారి మోసపోడానికి తయారుగా లేరనీ కాకినాడలోను, రాష్ట్రంలోను వై.సి.పి ని ఇంటికి పంపేందుకు మేము సిద్ధం అని అంటున్నారన్నారు. బుగ్గలు చిదిమి నెత్తిమీద చేయితో తట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులకి మేనమామ కాదనీ, కంస మామ అని దుయ్యబట్టారు. రాబోయే 50 రోజుల తరువాత జరిగే ఎన్నికలలో జనసేన తెలుగుదేశం పార్టీల కూటమికి మద్దతు ఇచ్చి వై.సి.పి. ని రాష్ట్రం నుండీ తరిమేందుకు మేము సిద్ధం అని నినదించారు. ఈ కార్యక్రమంలో బటాని రామకృష్ణ, మైలపిల్లి ఉమామహేశ్వరరావు, సామంతుల మనోహర్, కరుణాల అప్పారావు, మట్ట లక్ష్మణరావు, సిటి ఉపాధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, సిటీ కమిటీ సహాయ కార్యదర్శి వాడ్రేవు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం





### – రెండవ ఆదివారం భక్తులతో కిటకిటలాడిన క్షేత్రాలు

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** మాఘమాసం రెండో ఆదివారం. భక్తుల సంఖ్య మొదటి ఆదివారం కంటే అంతకుమించి అన్నస్థాయిలో పెరిగింది. ఎక్కడ చూసినా భక్తులే కనపడ్డారు. కాకినాడ నగరంలోని భానుగుడి శ్రీ సూర్యనారాయణమూర్తి దేవాలయానికి వేల సంఖ్యలో భక్తులు పోటెత్తారు. రోడ్డు మీద వరకు క్యూలైన్లు కనపడ్డాయి. ఆలయ చైర్మన్ వాకాడ వీర వెంకట సత్యనారాయణ, ఈవో వరిపల్లి శ్రీనివాసరావు ప్రసాద పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. సర్పవరం శ్రీ భావనారాయణస్వామి ఆలయంలో ఇసుక వేస్తే రాలరు అన్న స్థాయిలో భక్తులు తరలివచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచిభక్తులు వచ్చారు. ఆలయ ప్రాంగణంలోనే పొంగళ్ళు వండుకున్నారు. స్వామికి నివేదనపెట్టారు. పాతాళ భావనారాయణస్వామిదర్శనంతో పులకించి పోయారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఎవరికి ఎలాంటి అపశ్రుతులు జరగకుండా సర్పవరం సీఐయాతం రామకృష్ణ శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్‌సిసి సహకారం అందించింది. ఆలయ చైర్మన్ పుల్లా నారాయణరావు, కార్యనిర్వహణ అధికారి జొన్నాడ భీమశంకరం, సిబ్బంది బోనం కుమార్ భక్తులకు కావలసిన సకల సౌకర్యాలు సమకూర్చారు. ఇకగొల్లలమా మిడాడ సూర్యనారాయణ మూర్తి దేవాలయం గురించి అభివర్ణించడానికి మాటలు సరిపోవు అన్న చందాన భక్తులు తరలివచ్చారు. మొదటి ఆదివారం భక్తుల సంఖ్య తగ్గడంతో దేవాదాయశాఖ డీలా పడింది. రెండవ వారం



వచ్చేసింది. విపరీతంగా భక్తులు పెరిగారు. హుండీలలో ఆదాయం పెరిగింది. ఆలయ ఈవో ఎం.మురళీ వీరభద్రరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కే.సుబ్రహ్మణ్యం దగ్గరుండి భక్తులకు దర్శనం చేయించారు. గ్రామస్తులు, దాతలు, ఆలయ కమిటీ పర్యవేక్షణ చేసింది. ఎక్కడికక్కడ ఏ ఆలయంలో చూసినా జిల్లా వ్యాప్తంగా వైష్ణవ దేవాలయాలలో భక్తుల సంఖ్య ఆదివారం పెరిగింది. శ్రీసూర్య నారాయణ.. వేదపారాయణ..లోక రక్షావ ఒణి.. దైవ చూడామణి అంటూ సూర్య నమస్కారాలు చేశారు. స్వయంగా కనిపించే ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత సూర్యుడు. దీంతో సూర్య నారాయణమూర్తి, భావన్నా రాయణస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

# అంతా మా ఇష్టం

– ఆత్రేయపురంలో ఇండ్ల స్థలాల పంపిణీలో నిబంధనలకు నీళ్ళు – చెక్క సరిహద్దు రాళ్లతో నిధులు స్వాహా




ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురంలో ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగ పంపిణీ చేసిన జగనన్న ఇండ్ల స్థలాల పంపిణీలో అధికార పార్టీ నాయకులు, అధికారులు అంత మా ఇష్టం అన్నట్లు నిబంధనలకు నీళ్ళు వదిలి ఇష్టానుసారం వ్యవహరించారని ఆరోణలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ సెంటున్నర వంతున లబ్దిదారులుకు పంపిణీ చేయగా ఆత్రేయపురంలో సెంటుపావు వంతున పంపిణీ చేయడం ఎతవరకు సమంజసం అని లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. నిజమైన లబ్ధిదరులకు అన్యాయం చేసి ఉన్నతవర్గాలవారికి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసారని, అసలైన అర్హులకి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయకుండా బడాబాబులకు పంపిణీ చేశారని ఆరోపిస్తున్నారు.

**ఇండ్ల స్థలాలకు చెక్కలతో సరిహద్దు రాళ్ళు ..** ఇండ్ల స్థలాలకు అధికారులు చెక్కలతో సరిహద్దు రాళ్ళు వేసి కార్యక్రమం మమ అనిపించారు. సుమారు 11 ఎకరాలు విస్తీర్ణంలో 350 మంది లబ్ధిదారులకు జరిగిన ఇండ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమంలో 1200 చెక్క సరిహద్దు రాళ్ళు వేసి రెవెన్యూ, అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డరని విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం లబ్దిదారులుకు సిమెంట్, లెదా గ్రానైటు రాళ్లతో సరిహద్దులు నిర్ణయించి లబ్దిదారులకు అందించాలి. అందుకు గాను సరిహద్దు రాయికి ప్రభుత్వం 100 రుపాయలు వంతున సుమారు 1 లక్ష 20వేలు మంజూరు చేయగా అధికార పార్టీ నాయకుడు ఒకరు లేఔట్‌లో చెక్క సరిహద్దు రాళ్లు వేసి నిధులు స్వాహా చేసినట్లు అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రానైట్, సిమెంట్ సరిహద్దు రాళ్ళు అయితే ఎండకీ, వానకి తట్టుకుని ఎక్కువ కాలం మన్నికలో వుంటాయి అందువలన సరిహద్దు వివాదాలు ఏర్పడవని బ్రిటిష్ కాలం నుంచి సరిహద్దు రాళ్ళుగా గ్రానైటు, లేదా సిమెంట్‌తో తయారు చేసినవి వినియోగించేవారు. కాని జగనన్న పాలనలో చెక్క భజనలో ఆరితేరిన అధికార యత్రాంగం చెక్క సరిహద్దు రాళ్ళు ఏర్పాటు చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



కాకినాడ, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీ నగర్ శాఖ గ్రంధాలయంలో ఆదివారం కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ వారు అందించిన గ్రూప్ 2 పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ ను గ్రూప్2 పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రూప్ 2 పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ సిద్ధంగా ఉందని వీటిని ఉచితంగా సత్యం స్టడీ సర్కిల్ కాకినాడ వారు గ్రంధాలయానికి అందించారని, ఆ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.

## దేశం పార్టీని గెలిపిద్దాం... సైకోపాలనను తరిమికొడదాం

- కోటిపల్లిలో తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు
- నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, రేవు శ్రీను



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మరియు పప్పుల మసేను వెంకన్న అలియాస్ రేవు శ్రీనుల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 200 మంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని రెడ్డి సుబ్రమణ్యం, రేవు శ్రీనులు కండువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మరియు రేవు శ్రీనులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకో జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టి రాష్ట్రంలోనూ మరియు రామచంద్రపురం నియోజకవర్గంలోను తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన ఈఆర్ఓ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ, నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు ఆదివారం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలుత జేఎన్టీయూకే ఆవరణలో ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా ఆయన పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలోను, ప్రజలకు, ఎన్నికల సిబ్బందికి ఎటువంటి అవాంతరాలు లేకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఈఆర్వో ఆదేశించారు. ఆయన వెంట ఏఈఆర్వో తహసిల్దార్ దొర, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ బివి మురళీ కృష్ణ, నగరపాలక సంస్థ ఏఈ ఎం.రమేష్ బాబు, ఆర్ అండ్ బి ఏఈ లక్ష్మీప్రసన్న, సర్వేయర్ ఆచార్యులు,ఇతరఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## నేడు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా స్పందన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా స్పందన కార్యక్రమం నిర్వహించబడునని, ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో భాగంగా తెలిపింది. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా స్పందన కార్యక్రమం డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల అర్జీదారులు ప్రజా స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# సొంతింటి కల సాకారం చేసిన ప్రభుత్వం

– 344 పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం, ఉచ్చిలి వసంతవాడ, వెలిచేరు, తాడిపూడి గ్రామాల ఆడపడుచులకు ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పుట్టింటి కానుక వలె తాంబూలం పసుపు కుంకుమ, రవిక, గాజులతో ఇళ్ల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 17,000 పైగా ఇళ్లపట్టాలు అందచేశామని, ప్రభుత్వం రాష్ట్రంలో 31,00,000 పైగా పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారనీ, పాదయాత్రలో జగనన్న, ఆత్రేయపురం మీదుగా వెళ్ళినపుడు ఇళ్లపట్టాలు ఇస్తాం అన్న మాటను నేడు నెరవేర్చామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇంటి పట్టా ఇచ్చిన పాపాన పోలేదు అని, పైపెచ్చు పేదలకు మేలు చేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లడానికి సిద్ధంగా ఉంటున్నారని, పేదలందరికీ లక్షల విలువైన ఇండ్ల పట్టాలు అందచేసి వాటిని రిజిస్ట్రేషన్ చార్జీలు 7000 పైనే అవుతున్నా వాటిని కూడా ఉచితంగా అందించామని, గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు పేదలకు ఎలా అందేవో, ఇప్పుడు ఎలా అందుతున్నాయో ప్రజలే ఆలోచించి వచ్చే ఎన్నికలలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరామయ్య, ఎంపీపీ కొండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరు శ్రీనివాసరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, ఏఎంసీ ఉపాధ్యక్షులు ముదునూరి కృష్ణంరాజు, ఎంపిటిసి సరళ ధనలక్ష్మి, సర్పంచులు గాదిరాజు రామకృష్ణంరాజు, వేముల శ్రీనివాస్, ఉగ్రింకల మేరమ్మ, త్రిమూర్తులు, ముదునూరి గణపతిరాజు, కరటూరి బ్రహ్మజీ, పరిపాలన అధికారి సురేందర్ రెడ్డి, పిటిపిఆర్డి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 60 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆంధ్ర బాప్టిస్ట్ జూబ్లీ చర్చి అభినందనీయం

– వైసిపి పెద్దాపురం ఇంచార్జ్ దొరబాబు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 60 వసంతాలు పూర్తి చేసుకోవడం ద్వారా ఆంధ్ర బాప్టిస్ట్ జూబ్లీ చర్చి అభినందనీయమని వైఎస్ఆర్‌పి పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరు దొరబాబు అన్నారు. జూబ్లీ మహోత్సవాలకు దొరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన వార్షికోత్సవ సభకు ఐ.జీవన్ కుమార్ అధ్యక్ష వహించారు ఆంధ్ర బాప్టిస్ట్ జూబ్లీ చర్చి 60 వసంతాలు పూర్తి చేసుకోవడం ద్వారా అభినందనీయమని చర్చి సేవలో మరింత విస్తరిస్తున్నందుకు ఆయన అభినందించారు మరొక ముఖ్య అతిథి రాష్ట్ర కార్మిక నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ ను మరల ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా తన కుమారుని ఆశీర్వదించాలని కోరారు అలాగే సంఘ 60వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రతీనెలా అందించే విధంగా 10 మందికి వృద్ధాప్య పింఛను పథకాన్ని ప్రారభించారు. అలాగే 50 మంది మహిళలకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన దౌలూరు దొరబాబును సుబ్బారావు లను ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి తరపున ఘనంగా సన్మానించారు అదేవిధంగా దైవ శాఖలను సంఘ కార్యవర్గాన్ని కూడా సన్మానం చేశారు చర్చి సంఘ కాపరి రెవరెండ్ బి కిరణ్ కుమార్ దంపతులను కూడా ప్రత్యేకంగా సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు బి.వందనం, కార్యదర్శి టి సూర్య రావు, కోశాధికారి అన్న పూర్ణ, ఐ ఈ. జీవన్ కుమార్,పి. సత్యనారాయణ, జి వి. రాఘవ మాస్టర్, ఏ . స్టీఫెన్ వీర్రాజు ,బి . రామారావు,టి అమర్ కళ్యాణ్, కిరణ్, రాధాకృష్ణ,జేడీ రాజు,పి. దేవిడ్ రాజు, బి జాన్ బాబు, ఊబా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్టలో కాకినాడ ఎంపీ వంగా గీత, జడ్పిటిసి లోవరాజు



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలుమండలం216జాతీయరహదారిచెందుర్తి సెంటర్ సమీపంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టమహోత్సవంలో ఆదివారం అత్యంతవైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చేబ్రోలు గ్రామం నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుండి భారీ ఎత్తున మహిళలు సంప్రదాయ సిద్ధంగా బోనాలతో ఊరేగింపుగా గొల్లప్రోలు చెందుర్తి జంక్షన్ వద్ద విజయ దుర్గ అమ్మవారి నూతన ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథం గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయ నాగలోవరాజు పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగేళ్ల ఉదయ శ్రీనివాసు తదితర పెద్దలు పెత్తందారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గొల్లప్రోలు జడ్పిటిసి లవ రాజు విజ్ఞప్తి మేరకు కాకినాడ ఎంపీ పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ వంగా గీత ఆలయం వద్ద విద్యుత్తు త్రాగునీరు ఇక అభివృద్ధి అంశాలపై ప్రజా సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు కార్యకర్తలు అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చలమలశెట్టిని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిది -జమ్మలమడక



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించుకుని ఢిల్లీ పార్లమెంట్‌కు పంపాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని వైసిపి మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా వైసిపి పార్టీ అధిష్టానం చలమలశెట్టి సునీల్ ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజల యొక్క అవసరాలు తెలిసిన వ్యక్తి చలమలశెట్టి సునీల్ అని అలాంటి వ్యక్తులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఢిల్లీ పార్లమెంటుకు పంపించవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. ముఖ్యంగా యువత చలమలశెట్టి గెలుపుకు కృషి చేయాలని కోరారు. పారిశ్రామికవేత్త అయిన చలమలశెట్టి సునీల్ గతంలో మూడు పర్యాయాలు ఓటమి చెందారని అలాంటి పొరపాటు ప్రస్తుత ఎన్నికల్లో జరగకుండా ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టిను, అదే విధంగా ఏడు నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రిగా జగన్ ను ఎన్నుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన జగన్ ను మరొకమారు ముఖ్యమంత్రి చేస్తే ప్రస్తుతానికి మించిన సంక్షేమ పాలన చేస్తారని ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని అన్నారు.

## దీర్ఘసుమంగళిగా ఉండేందుకే కైలాసగౌరీ నోము

– ఆధ్యాత్మికవేత్త వాడపల్లి సూర్యనారాయణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మహిళలు దీర్ఘ సుమంగళిగా ఉండాలన్న కోరికతో కైలాస గౌరీ నోమును నిర్వహిస్తారని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వాడపల్లి సూర్యనారాయణ అన్నారు. పవిత్రమైన మాఘ మాసంలో అందున ఆదివారం అందు కైలాసగౌరీ నోమును ఇవ్వడం అత్యంత శుభప్రదమని గౌరీదేవిని అర్చించడం భాగ్యంగా సూర్యనారాయణ ప్రస్తావించారు. ప్రతి ముత్తైదువు ఈ నోమును దించుకోవడం ద్వారా పార్వతి పరమేశ్వరుల అనుగ్రహాన్ని తప్పక పొందగలరని చెప్పారు. వచ్చిన మహిళలందరి పాదాలకు హరిద్రా లేపాన్ని వల్లి నిర్వహించారు. ఆదివారం చీడీగ జరిగిన కైలాసగౌరీ నోము వ్రతాన్ని జొన్నలగడ్డ ప్రవీణచే చేయించారు. సువాసిని లకు పసుపు కుంకుమలను వాయనం ఇచ్చే కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముత్తైదువులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం నిర్వహించిన జొన్నల గడ్డ ప్రవీణ సుమారు 5 గంటలపాటు పసుపు కుంకుమలను ముత్తైదువులకు వాయనంగా ఇచ్చారు.

## మత్స్యకార యువత అభివృద్ధికి చర్యలు



కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాకా మత్స్యకార యువత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ తెలిపారు. ఆదివారం ముత్తా శశిధర్ నాయకత్వంలో డివిజన్ అధ్యక్షులు నికిలే సతీశ్ ఆధ్వర్యంలో స్థానిక 8వ డివిజన్ కొత్త కాకినాడలో మత్యకార యువత భవిష్యత్ కోసం యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన స్థానిక మత్స్యకారులని ప్రోత్సహిస్తూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలను ఇవ్వడం ద్వారా ఎక్కువమంది ఆకర్షితులై మరింతమంది చదువుకునేందుకు వస్తారనీ మరి అలాంటి పరిస్థితులని కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని ఎందుకు ఉపేక్షించాలని ప్రశ్నించారు. పోనీ మత్స్యకారులకి వృత్తిపరంగా ఆధునికరించే చర్యలు ఏవైనా తీసుకున్నారా అని చూస్తే అవి సున్నా అనీ, మత్స్యకారయువత భవిష్యత్తుపై ఈ జగన్మోహన్ రెడ్డికి ఎలాంటి శ్రద్ధ లేదని అర్థమవుతోందనీ, మరి పవన్ కళ్యాణ్ లోగడ ఏటిమొగలో పర్యటించినపుడు స్మార్ట్ ఏటిమొగ అయ్యేందుకు చర్యలు చేపడతాననటం ఆయనకి మత్స్యకారులపై ఉన్న అవగాహన మరియు తాపత్రయం అన్నారు. రానున్న రోజులలో జనసేన తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాకా మత్స్యకార యువత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని అందుకు మేము సిద్ధం అని నినదించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సతీష్, ఎన్.సురేష్, డి.సూరిబాబు, ఎం.మసేను, కె.దుర్గా, జి.చిన్న, ఎస్. ప్రసాద్, ఎం.రాము, వి.రాజారావు, వాడ్రేవు లోవరాజు, సతీష్, రవి, దుర్గాప్రసాద్, మధు, ఆకుల శ్రీనివాసు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం
19 ఫిబ్రవరి 2024


## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్న దాన భవన నిర్మాణానికి ఆదివారం విజయవాడ పట్టణం ముత్యా లమ్మపాడుకు చెందిన పంచల వరపు కామేశ్వరశర్మ, నాగలక్ష్మి దంపతులు రూ.1,12,000 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## నేడు స్పందన, డయల్ యువర్ కమిషనర్



కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు చెప్పారు.

నగర ప్రజలు స్థానికంగా ఎదుర్కొనే సమస్యలు, ఇబ్బందులను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884-2357800కు కాల్ చేసి తెలియజేయవచ్చు నన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. అలాగే 10:30 నుంచి స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు.

# ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసిన కోరుకొండ...

- పురాతన ఆలయాలకు నూతనత్వం కల్పించాలి...
- భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేసిన స్వామి...
- ఒక కోటి 40 లక్షల రూపాయలతో కోరుకొండలో శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ పునః నిర్మాణం...
- రూ.3.80 కోట్ల రూపాయలతో కోరుకొండలో సిసి రోడ్లు,సిసి డ్రైన్ల నిర్మాణ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన..
- రూ.60 లక్షలతో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయ మెట్ల మార్గం పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన





కోరుకొండ, మేజర్ న్యూస్ : కొత్త ఆలయాలను నిర్మించడం కంటే ఉన్నవాటికి నూతన త్వం,కల్పించడం,పురాతన ఆలయాల పునరుద్ధరణ చేయడం అవసరమని పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి అన్నారు. కోరుకొండ గ్రామంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో చేపట్టిన పలు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ పాల్గొన్నారు.ముందుగా మధురపూడి ఎయిర్ పోర్ట్ నందు చిన్న జీయర్ స్వామికి ఎమ్మెల్యే రాజా ఘన స్వాగతం పలికి రోడ్డు మార్గం ద్వారా కోరుకొండ స్వగృహం చేరుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి గారి చేతుల మీదుగా భక్తులకు తీర్థగోష్టి కార్యక్రమం చేపట్టారు. తిరుపతి తిరుమల దేవస్థానం మరియు శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలోఒక్క కోటి 40 లక్షల రూపాయలతో చేపడు తున్న శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ పునఃనిర్మాణములో భాగంగా కళాపకర్షణ, బాలలయ మహా సంప్రోక్షణ ప్రతిష్టకార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా నిర్వహించారు. కోరుకొండ గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు సిసి డ్రైన్లు 3కోట్ల 80 లక్షలు రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంత్రి శ్రీ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం 60 లక్షలతో కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ మెట్ల మార్గం పునరుద్ధరణ పనులకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోరుకొండ ఆలయ ప్రాంగణం నందు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే భక్తుల కోసం అనుగ్రహ భాషణం చేశారు.

ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి భక్తులను ఉదేశించి మాట్లాడుతూ వైష్ణవ సంప్రదాయంలో ఎంతో విశిష్టత గల ఆలయాల్లో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఒకటన్నారు.ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం అభినంద నీయమని అయితే మళ్ళీ మళ్ళీ చూడాల్సిన అవసరం లేకుండా అభివృద్ధి జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఇతిహాసిక ఆలయాలను అభివృద్ధి చేస్తే,చరిత్రకు కొత్త ఆయువు పోసినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం ద్వారా కొన్ని వేల సంవత్సరాల చరిత్రకు మళ్ళీ ప్రాణం పోసినట్లు అయిందని ఆయన విశ్లేషించారు. రామాలయ నిర్మాణం ద్వారా చరిత్ర తో అనుసంధానం ఏర్పరచ గలిగామని అన్నారు. శ్రీలంకకు వేసిన సేతువు వయస్సు 17న్నర లక్షల సంవత్సరాలుగా నాసా ప్రకటించిందని ఆయన గుర్తుచేశారు.ఇది సహజంగా ఏర్పడ్డది కాదని,మానవ నిర్మితమని తేల్చిందన్నారు. రామాలయ నిర్మాణం ద్వారా లక్షల సంవత్సరాల మానవ చరిత్ర కళ్ళముందు కదలాడుతోందన్నారు.ప్రపంచంలో ఏ మూలా అప్పటికి ఏ నాగరికత కళ్ళు తెరవాలేదన్నారు. మన చరిత్ర అంతటి ప్రాచీనమని ఆయన పేర్కొన్నారు. అందుకే కొత్త ఆలయాలు కట్టడం కన్నా పాత ఆలయాలకు వైభవం కల్పించడం ముఖ్యమన్నారు. సంస్కారం గల కుటుంబంలో పుట్టిన జక్కంపూడి రాజా ఎంతో ఉత్సాహంతో శ్రీ రంగనాథ స్వామి,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం అభినంద నీయమని పేర్కొన్నారు. సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఈనెల 20నుంచి మార్చి 1వ తేదీ వరకు రెండవ బ్రహ్మోత్సవాలు సమతా కుంభ్ జరపడానికి నిర్ణయం చేసారని,అక్కడికి వెళ్లాల్సి ఉన్నప్పటికీ కోరుకొండలో భగవంతుని సేవకు సంభవించిన కార్యక్రమాలు కావడంతో జక్కంపూడి రాజా ఆహ్వానం మేరకు వచ్చినట్లు ఆయన తెలిపారు.టిటిడి నిధులు, అన్నవరం సొమ్ములు ఇస్తుంటే కడుతున్నారని ఊరుకోకుండా ఈ గ్రామస్తులు అందరూ కూడా భగవంతుని సేవలో పాల్గొని,తమ తమ శక్తిని అనుసరించి భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలని చినజీయర్ స్వామి అన్నారు.ఒక పూట తాగే కాఫీ ఆపితే ఆ సొమ్ముని స్వామి సేవకు ఇచ్చినా మంచిదేగా అని ఆయన అన్నారు. యువకులతో ఒక టీమ్,మహిళలతో ఒక టీమ్ ఏర్పాటుచేసి, గుమ్మం గుమ్మానికి వెళ్లి బొట్టు పెట్టి భగవత్ సేవా కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఇంతటి పుణ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని స్వామి వారితో కలిసి పుణ్య కార్యక్రమములో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడు తూ మానవ జీవితం క్షణభంగురమని ఏ క్షణాన ఏది జరుగుతుందో ఎవరికీ తెలియదని సమయం దొరికిన ప్పుడల్లా భగవాన్ నామస్మరణ చేయడమే జీవితంలో ముక్తి మార్గమన్నారు.ఎంతో పురాణ ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీనరసింహ ఆలయం నుండి కలియుగ దైవమైన తిరుమలేదుకి ఇక్కడ నుండి కల్యాణ మహోత్సవాలకి పట్టు వస్త్రాలు తలంబ్రాలు పంపించేవారిని పెద్దలు చెబుతుంటారని తిరిగి ఆ వైభవానికి శాతం అందిపుచ్చుకోవాలని ఆమె యొక్క ఆకాంక్షను వెలిబుచ్చారు.నా బిడ్డ జక్కంపూడి రాజా నిరంతరం స్వామి వారి ఆలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే తపనతో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ కోరుకొండ శ్రీ రంగనాథ స్వామి ఆలయ పున్న నిర్మాణం మరియు లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం స్వామి వారి అనుగ్రహంతోనే అది సాధ్యమైంది అన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నవరం దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న యువకుడు



సామర్లకోట, మేజర్ న్యూస్ : ఆగి ఉన్న లారీని బైక్‌తో వెనక నుండి ఢీకొన్న సంఘటనలో యువకుడికి తీవ్రగాలైన సంఘటన ఆదివారం చోటు చేసుకున్న ఉంది. సామర్ల కోట పట్టణ పరిధి జగనన్న కాలనీ శీవారు ఐఎంఎల్ డిపో వద్ద ఆగి వున్న లారీని బైక్ పై వెళ్తున్న యువ కుడు అతివేగంగా వెనక నుండి ఢీకొనడంతో యువకుడికి తలకు తీవ్ర గాయాలయ్యాయి.తీవ్రగాయా లపాలైన యువకుడిని రాగం పేటకి చెందిన యువకులు మరియు విద్యుత్ కార్యాలయం పనిచేసే స్థానికుడు దర్సిపాటి నాగేంద్రలు హుటా హుటీన సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గాయపడిన యువకుడు పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన సుదీర్‌గా గుర్తించి బంధువులకు సమాచారాన్ని అందజేశారు.

### పిఠాపురం యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ఉంగరాల



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామా నికి చెందిన యువకిశోరం ఉంగరాల రాంబాబు వైసిపి యువజన విభాగం కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు మేరకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావటానికి సహకరించిన పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కాకినాడ ఎంపీ వంగా గీత వైయస్సార్ పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమంశెట్టి సునీల్ పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు వారి సహకారంతో పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించిం దన్నారు. అలాగే రానున్న రోజుల్లో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పార్టీ విజయానికి సహకరిస్తానని వీరబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా విజయానికి పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి పని చేస్తానన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పిఠాపురం శాసనసభ్యులు దివాకరహితుడు పెండెం దొరబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు ఉంగరాలు వీరబాబు తెలియపరిచారు.

## చికెన్‌పై కలకలం

- బర్డ్ ఫ్లూ ఫీవర్‌తో ప్రజలు బెంబేలు
- వ్యాధి సోకకుండా చర్యలు తీసుకోవాలని విన్నపం



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చికెన్‌పై కలకలం రేగుతోంది.బర్డ్‌ఫ్లూ ఫీవర్‌తో పలుకోళ్ళు మృత్యువాత పడుతున్నాయి. బర్డ్ ఫ్లూ ఫీవర్ నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం,అధికారులుముందుజాగ్రత్తలు తీసుకోవా లని, ఇతర ప్రాంతాల నుండి చికెన్ పార్శిల్‌గా వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి, వ్యాధి సోకకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వ్యాధి సోకకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అప్రమత్తత తీసుకురావాలని కోరుతున్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయి. అటు అధికారులు కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 721 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వైరస్ ఇతర ప్రదేశాలకు వ్యాపించకుండా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో చికెన్ షాపులను మూసివేయడంతోపాటు వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, నివారణ చర్యల గురించి నివాసితులకు అవగాహన కల్పించడానికి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఈ వ్యాధిపై ప్రచారం కల్పించాలన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు పట్టణ పరిధిలోని ఎన్ హెచ్ 16 నేషనల్ హైవే కారు ఢీకొన్న ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసు కుంది. పట్టణ పోలీసులు అందించిన వివ రాలు ప్రకారం నేషనల్ హైవే ఏషియన్ పెయింట్ గోడౌన్ సమీప ంలో కొవ్వూరు వైపు సుమారు 50 సంవత్సరాలు వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తిని కారు ఢీకొనగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియ రాలేదని అన్నారు. పట్టణ ఎస్ఐ మహమ్మద్ జుబేర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం వెలికితీత



కొవ్వూరు,మేజర్‌న్యూస్: కొవ్వూరు ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులోని గోదావరి నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసుల ఆదివారం కనుగొన్నారు. పట్టణ పోలీసులు అందించిన వివరాల ప్రకారం వార్డు సచివాలయ సెక్రటరీ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా సుమారు 40 సంవత్సరాలు వయసు కలిగిన మృతదేహం గోదావరి నదిలో తేలాడుతుందని మృతుని కుడి చేతి పై పెద్ద పార్టీ పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతుని ఒంటిపై తెలుపు సిమెంట్ రంగు గళ్ళ చొక్కా నీలం రంగు జీన్ ప్యాంటు ఉందని తెలిపారు. మృతుని వివరాలు తెలియ రావాల్సి ఉందని ఆచూకీ తెలిసినవారు పట్టణ పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. దీనిపై సిహెచ్. హెడ్ కానిస్టేబుల్ బాబురావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోరుకొండ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ సాకారం



- కోరుకొండలో అగ్నిమాపక కేంద్రం ప్రారంభోత్సవం
- 80 లక్షల రూపాయలతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం
- సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజా
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హెూం మినిస్టర్ తానేటి వనిత, మంత్రి వేణు గోపాలకృష్ణ , ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కోరుకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అవసరమైన చోట అగ్నిమాపక కేంద్రాలు నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర హెూం శాఖ మంత్రివర్యులు శ్రీమతి తానేటి వనిత పేర్కొన్నారు. ఆదివారం నాడు కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఫలితంగా నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రాన్ని మంత్రులు తానేటి వనిత చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తానేటి వనిత మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా భూకంపాలు సైక్లోన్లు వంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొనే విధంగా ఈ అగ్ని మాపక సిబ్బంది తమ సర్వీస్ అందిస్తారన్నారు. కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో నూతన అగ్నిమాపక కేంద్రంలో మొత్తం 19 మంది సిబ్బంది పని చేస్తున్నారని 17 మేజర్ గ్రామపంచాయతీలకు అగ్నిమాపక కేంద్రాలు తమ యొక్క సర్వీసులు అందిస్తాయన్నారు..రానున్నది వేసవికాలం దృశ్య అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరిగే ఆస్కారం ఉన్న నేపథ్యంలో నేడు నూతన అగ్నిమాపక కేంద్రం ప్రారంభించుకోవడం హర్షించదగిన విషయం అన్నారు. దేశ సరిహద్దులలో ఏ విధంగా అయితే జవానులు నిరంతరం దేశానికి సేవలందిస్తారో అదే మాదిరిగా పోలీస్ వ్యవస్థతో అగ్నిమాపక వ్యవస్థ పాటు పలు వ్యవస్థలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఆమె పేర్కొన్నారు. ఈ అగ్నిమాపక కేంద్రం భవనం 80 లక్షల రూపాయలతో నిర్మించడం జరిగిందని మొత్తం 2.5 కోట్ల రూపాయలతో అగ్నిమాపక కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం జరిగిందన్నారు.గతంలో ఇచ్చిన మాటకు అనుగుణంగా నేడు కోరుకొండలో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించామన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రాజగోపురం నిర్మాణనికి సంబంధించి ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ నుండి అనుమతులు రావాల్సి ఉందని,వచ్చిన వెంటనే ఆ పనులకు శ్రీకారం చుడతామన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారంతోనే వలనే ఇది సాధ్యమైందని ప్రజల పక్షాన సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్నిమాపక సిబ్బంది వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భేటీ బచావో భేటీ పడావో (ఆడపిల్లను రక్షిద్దాం - ఆడపిల్లను చదివిద్దాం)



సామర్లకోట, మేజర్ న్యూస్ : జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత కార్యాలయం, కాకినాడ వారి ఆధ్వర్యంలో స్థానిక సామర్లకోట మండలం, శ్రీ తోట గోపాలకృష్ణ మునిసిపల్ హై స్కూల్ లో జె. విజయ, ప్రొటెక్షన్ ఆఫీసర్, (ఎన్.ఐ.సి) వారి అధ్యక్షతన శనివారం భేటీ బచావో భేటీ పడావో (ఆడపిల్లను రక్షిద్దాం - ఆడపిల్లను చదివిద్దాం) కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థినులకు బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహన, బాలల హక్కులు మరియు పరిరక్షణ , మరియు బాలలపై జరుగుతున్న వేధింపులు అరికట్టడం గురించి అవగాహనా కల్పించుట కై ర్యాలీ నిర్వహించి ప్లకార్డులతో ప్రదర్శన చేయడం జరిగింది. అలాగే, బాలికలు ఎవరైనా ఆపదలో వున్నప్పుడు లేదా ఇతరుల ప్రవర్తన మీకు అసౌకర్యంగా ఉంటే మీ తల్లిదండ్రులకు లేదా నమ్మకస్తులకు చెప్పాలని లేదా చైల్డ్ లైన్ 1098 కి లేదా పోలీస్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండావివాహం చేస్తే వారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా వాటిని ప్రోత్సహించిన సహకరించిన లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. బాలలు బడికి వెళ్లి పాఠాలు, ఆటలు ఆడుకొని ఆనందగా చిన్నారుల బాల్యం సాగిపోవలని ఎన్నో మధుర జ్ఞాపకాలు మిగిల్చేది బాల్యమే అలాంటి బాలికల బాల్యానికి మూడుముళ్ల బంధం వేయకూడదన్నారు. అదే విధేవిధంగా ఈ కార్యక్రమంలో ఎ. మంగా దేవి, ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ పిల్లలు పౌష్టకాహారం, శు భ్రత మరియు పరిశుభ్రత, బాలికలు నెలసరి ఆరోగ్య జాగ్రత్తలు గురించి, బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలు గురించి విద్యార్థులుకు అవగాహనా కల్పించి వున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టి.శ్యామ్ సుందర్, మరియు అంగన్వాడీ సిబ్బంది పి.సూర్య ప్రభ , పి.సత్య శార్వాణిలు పాల్గొనడం జరిగింది.

## తండ్రి బాటలోనే జగన్ రాష్ట్ర ప్రజలకు అద్భుత పాలన అందిస్తున్నారు -మంత్రి చెల్లుబోయిన



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు దయతో మరియు కృపతో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజారంజకంగా రాష్ట్రాన్ని తన హయాంలో పాలించారని, అదే బాటలో ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యద్భుతమైన సంక్షేమ పథకాలతో పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేస్తున్నారని నిరంతరము ప్రార్థనా జీవితంతో గడుపుతూ ప్రజలకు సేవ చేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, సమాచార ప్రసార శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ,మరియు రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ అన్నారు. ఆదివారం నాడు ధవలేశ్వరం లోని ఎన్.ఎం.ఇ లూథరన్ చర్చి ఆరాధనలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ మరియు చైర్మన్ అయినా రెవరెండ్ సరెళ్ళ అనిల్ కిరణ్ ,సంఘ ట్రెజరర్ జల్లూరి ప్రవీణ్ ,మరియు అడ్ హాక్ కమిటీ సభ్యులు మంత్రి చెల్లు బోయిన వేణును ఘనంగా సత్కరించారు. అనంతరం లూథరన్ సంఘం తో పాటు రూరల్ లోని అనేక అనుబంధ సంఘాలకు ఉన్నటువంటి క్రైస్తవ స్మశాన వాటికకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చి వినతి పత్రాన్ని ఇచ్చారు. దానిపై స్పందిస్తూ వారం రోజుల్లోగా ముంపుకు గురవుతున్న లోతట్టు సమాధుల తోట ప్రాంతాన్ని మట్టితో గ్రౌండ్ ఫిల్లింగ్ చేస్తామని మరియు ప్రహరీ చుట్టూ విద్యుత్తు లైటింగ్ ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా బరియల్ గ్రౌండ్ కి అవసరమయ్యే ఫ్రీజర్, రవాణాకు వాహనాన్ని ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని కూడాహామీ ఇచ్చారు. మూడు వేల సంఘ సభ్యులతో అతిపెద్ద సంఘంగా ఉన్నటువంటి ఈ లూథరన్ సంఘంలో నేను కూడా సభ్యుడినేనని కేవలం ప్రజా సేవ కోసమే తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని తన నిమిత్తము మీరంతా ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోవాలని సంఘస్తులను ఆయన కోరారు. కాగా ఆయన వెంట ఐతాబత్తుల ప్రసాద్ తలారి వరప్రసాద్ గోలి దేవకుమార్ దేవదాసి రమేష్ తదితర ధవళేశ్వరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## గ్రంధాలయంలో సండే స్టోరి టైమ్



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో ఆదివారం గ్రంధా లయాధికారి పాలంకి నాగ రాజు ఆధ్వర్యంలో సండే స్టోరి టైమ్ కార్యక్ర మం నిర్వహించారు. దీనిలో భాగం గా విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తకాలు చదివించడంతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు కథలుతో పాటు వాటి యొక్క విశిష్టత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది సింగం బుల్లియ్య, గ్రంధాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నేపథ్యంలో

### ఆర్ & బి అతిథి గృహాన్ని పరిశీలించిన ఆర్డీఓ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో గల స్థానిక ఆర్ & బి అతిధి గృహాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు ఆదివారం పరిశీలించారు. దీనిలో భాగంగా వసతి గృహంలో ఉన్న సదుపాయాలు, సిబ్బంది వివరాలను పరిశీలించడం జరిగింది. ఆయన వెంట డిప్యూటి తహశీల్దార్ ఎం.వి.భానుకుమార్, సిసి ఆనంద్, తదితరులు ఉన్నారు.

### తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయండి.. సహకరించండి..

- ముఖ్య నేతలను కలుస్తున్న పెద్దాపురం ఎమ్మెల్యే రాజప్ప



సామర్లకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి అండదండలుగా ఉంటూ, ఆశీస్సులు అందిస్తూ, రానున్న ఎన్నికల్లో ఘనవిజయానికి కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పట్టణాల్లో ప్రముఖులను కోరారు. మంచి పాలన కోసం మీరంతా సహకారాన్ని అందించాలని ఆయా పెద్దలను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే చినరాజప్ప అభ్యర్థించారు. సామర్ల కోట పట్టణాలకు చెందిన పరుశురాంకి వేత పసల పద్మనాభరావు ప్రముఖ వైద్యులు చాగంటి సన్యాసి రాజు తదితర ప్రముఖులను రాజప్ప కలిసి పార్టీ విజయాన్ని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమార స్వామి కంటే జగదీష్ మోహన్ యార్లగడ్డ చిన్ని బలుసు వాసు తాతపూడి కృష్ణ బాబుగొల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుడు పెండ్లి కుమారుడాయెనే..





గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రో లు పట్టణ రైల్వే టేషన్ సమీపంలో కొలువై విరా జిల్లు తున్న శ్రీదేవి భూ దేవి సమేత వెంక టేశ్వర స్వామి వారి 61 కొట్టవా దివ్య కళ్యాణ మహెూత్సవం పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం స్వామివారికి ఆల య పండితులు విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహణ అనంతరం 9:45 నిమిషాలకు గొల్లపల్లి వెంకటేశ్వరరావు దంపతులచే కోనేటి రాయడంను పెళ్లి కుమారుడుగా శ్రీదేవి భూదేవిలను పెండ్లికు మార్తెలుగా చేయుటకు నిశ్చయించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద విస్తరణ కార్యక్రమం ఘనంగా జరుగుతుందని తెలియపరిచారు.